# "ఆమె"

"పతి"

"అబ్బాయీ! రాముడూ! వచ్చావా?" అంటూ తలుపు తెరిచింది కృష్ణవేణమ్మ.

అప్పుడు రాత్రి 8 గంటలు. 7-35 రైల్లోనుంచి దిగి యింటికి వచ్చాడు రామారావు బొంబాయినుండి.

జట్కాలోనుంచి సామానులు దింపి, వాడికివ్వాలసిన బేడడబ్బులువాడికి పారేసి, వసారాలోవున్న యీజీ చేర్ మీద కూర్చున్నాడు రామారావు.

క్రిష్ణవేణమ్మ లోపలికివెళ్లి కాఫీపట్టుకొనివచ్చి, "అబ్బాయీ! ముందస్తిగా యీ కాఫీపుచ్చుకో, తరవాత కాళ్లు కడుక్కొని భోంచేద్దువుగాని."

కిల్లీ దుకాణంవద్ద వుంచినప్రకటనలో "జోహుకుం" అనే హిందీఫిల్ము ఆ నగరంలో సినిమాలోచూపిస్తా[redacted], మిస్ మోహన్ ఆఫ్ అల్లహాబాద్ స్పెషల్ డాన్సు ఎక్స్పొజిషన్ యిస్తుందనిన్నీ ఉండడంచూశాడు రామారావు.

ఇంటికి తిరిగివచ్చి, కోటుతగిలించుకొని, "అమ్మా! నేను సినిమాకువెళ్లి వస్తాను" అన్నాడు. అవిడె, "అబ్బాయీ! సినిమాయేమిటి! శుభ్రంగాపడుకొని నిద్రపోగూడదూ? రైల్లోనుంచి నిద్రలేకుండా వచ్చావు." అనింది.

"అదికాదమ్మా! యీవేళ మిస్ మోహన్ డాన్సుటా! చూచితీరాలి."

"సరే! నీయిష్టం," అని చెప్పిందే తరవాయి, ఉరికేశాడు రామారావు.

"అబ్బాయీ! రాముడూ!" అని కేకవేసింది క్రిష్ణవేణమ్మ. "ఏమిటమ్మా! టైమైంది, పోవాలి." అన్నాడు రామారావు. "మరేంలేదు. ఆ చెయి యిలా చూపించు."

చూపించాడు తన కుడిచెయ్యి, అందులో మెరుస్తుంది ఒక నవరత్నఖచిత రామణీయాంగుళీయకము దేదీప్యమానంగా!

"అదేం ఉంగరం, అబ్బాయీ! చూస్తాను, యిలా కాస్తయియ్యరా." అనింది కృష్ణవేణమ్మ.

"ఈ నైన్ స్టోన్ రింగులో 9 రాళ్లున్నవి. ఒక్కొక్క రాయిన్నీ ఒక్క గ్రహముకు సంబంధించి ఉన్నది. మంచి అదృష్టవంతమట. బొంబాయిలో ఒక అరబ్బీవద్ద కొన్నాను 15 రూపాయిలకు," అని అంటూ బయటకు గెంతేశాడు రామారావు.

ఆమె, "అది నావద్దయిచ్చేసి పోరా, తర్వాత మళ్లీ తీసికొందువులే," అంటూ కేక వేస్తున్నది.

సగం ఆట అయ్యింది. ఇంటర్వెల్ లో స్టేజిమీద మిస్ మోహన్ యీజిప్షన్ డాన్సు, యిండియన్ డాన్సు, మరికొన్ని భరతనాట్యాలు మనోహరంగా చూపిస్తాంది. స్టన్ ఐహోయారు సభ్యులు, అందులో మన రామారావు మోహావేశపరచుడయ్యాడు. చేతిలో ఉన్న ఉంగరాన్నితీసి స్టేజిమీద విసరివేశాడు.

ఆటసమాప్తమయింది. ఇంటిలో దిగబడ్డాడు అబ్బాయి తలుపు తీసింది క్రిష్ణవేణమ్మ

"అబ్బాయీ! ఆట యేలావున్నది? కథయేమిటి?"

"కథ యెవడిక్కావాలి? వెధవకథ. మిస్ మోహన్ డాన్సుచేసిందికదా! ఆమె రూపలావణ్యాలు! ఆమె మోహనస్త్రాల వంటి చూపులు, త్రాచుపామువంటి వేణీభరము, ముత్యాల సరంవంటి పళ్లవరస..."

"ఒరే! యేమిట్రా! అపరకాళిదాసులాగ వర్ణిస్తున్నావు ఆ ఆటవెలదిని? అదంతా స్టేజ్ మేకప్పు ముసిలిదికూడ చిన్న పడుచులాగ తయ్యారవుతుంది మేకప్పు చేశారంటే."

"నీకేం తెలుసు, మిస్ మోహన్ చిన్నపిల్ల"

చిన్నపిల్ల! 35 యేండ్లకుపైబడినబాల!!"

"ఊరుకో! అంతా తెలిసిఉండేలాగు మాట్లాడుతావు?"

"నాకు తెలియదా యేమిటి."

"నీకేం తెలుసు? నీ వొచ్చావా, చూచావా ఆటకు"

"నేవచ్చానో, లేదో, మిస్ మోహన్ బాలకాదు - అని రుజువు పరిస్తే నా కా ఉంగరం యిస్తావా? అన్నది క్రిష్ణవేణమ్మ.

"ఇస్తానులే!" అన్నాడు రామారావు.

"ఇంతకంటె రుజువుమరేం కావాలి" అని అంటూ విసరివేసింది క్రిష్ణవేణమ్మ ఆ వుంగరాన్ని.

నిర్విణ్ణుడయ్యాడు. దేహం చెమ్మరించింది. కంపమెత్తింది. భూమిక్రుంగినట్లుంది, ఆకాశమువిరిగి తలమీద పడ్డట్లుంది, మన రామారావుకు.